





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 3 ఫిబ్రవరి 2025 పేజీలు 7






బీసీల అభివృద్ధికి 9 వేల కోట్లు మాత్రమే కేటాయించారు

నిన్నటి దాకా ఒకలెక్క ఇప్పటి నుండి ఒక లెక్క

ఇకపై రెడ్డి, వెలుమలకు మాకు విడాకులే

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2,ప్రజా జ్యోతి:** ఇకపై రెడ్డి,వెలుమ కులాలకు మాకు విడాకులే నని ఇప్పటిదాకా ఒకలెక్క ఇకనుండి ఒకలెక్క అని తీన్మార్ మల్లన్న తో పాటు సభకు విచ్చేసిన బీసీ నాయకులు అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానములో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ కు జిల్లా బీసీ జేఏసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా సభలో వందకు పైగా గల బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటాకై గర్జించారు.

2 లో..

# దద్దరిల్లిన బీసీ గర్జన







# దద్దరిల్లిన బీసీ గర్జన

మొదటి పేజీ తరువాయి

ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్,బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్,రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నిర్మాత ఆర్ క్రిష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని అన్నారు.గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బీసీలు బిక్షగాళ్లలా బతుకుతున్నారని అన్నారు.బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్నా కూడా రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాలలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా కూడా ఆయా రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు స్పందించకపోగా ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పని చేస్తున్నదని, బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. ఇప్పటివరకు ఒకలెక్క ఇకనుండి ఒకలెక్క,రెడ్డి వెలుమలకు వేడాకులే నని ఉన్న 60మంది ఎమ్మెల్యే లు మా బీసీ లకు పిరికిట్ లో కూడా సరిపోరని ఇప్పటికైనా బీసీ లంతా ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని,ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, మన బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ యుద్ధ భేరి సభ లో వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్ ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి,తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ పై హర్షనీయం

## పురోహిత్ సంగీత

**పరకాల ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి)** వికసిత్ భారత్ లక్ష్యమే ధ్యేయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్ పేదలు, యువత, రైతులు, మహిళలు మధ్య తరగతి కుటుంబాలకు అన్నీ వర్గాలకు సమన్వయం చేసే విధంగా ఎనిమిదవ సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం సంతోషదాయకమని మహిళ మోర్చా జిల్లా మాజి ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో 12 లక్షల ఆదాయమైన వారికి పన్ను మినహాయింపు కల్పించడం మధ్యతరగతి ,ఉద్యోగస్తులకు ప్రజలకు ఎంత గొప్ప నిర్ణయమన్నారు. కొత్తగా 75 వేల మెడికల్ కాలేజీ సీట్లు కిసాన్, క్రెడిట్ కార్డులు, వృద్ధులకు వచ్చే బ్యాంకు వడ్డీ పై పన్ను మినహాయింపు వ్యవసాయానికి, ఆరోగ్యానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. భారతదేశంలో పారిశ్రామిక రంగాన్ని ముందు తీసుకుపోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోది కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# జనాభా ప్రాతిపాధికాన బీసీ లకు సీట్లు కేటాయించాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ**

**- మరిపెడ మండల, పట్టణ కమిటీల నియామకం**

**మరిపెడఫిబ్రవరి02(ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపాధికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ అన్నారు.మరిపెడ మండల కేంద్రములో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,మండల అధ్యక్షులు గా దిగజర్ల ముఖేష్,ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్,మరిపెడ పట్టణ కమిటి అధ్యక్షులు గా దేవరశెట్టి లక్ష్మీనారాయణ లను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీ లకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీ లకు సమచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి,జిల్లా నాయకులు తోట లాలయ్య,గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.



# గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

**పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు**

**భూసాని వెంకన్న జిఎంపిఎస్ డైరీ ఆవిష్కరణ**

**తొర్రూరు, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి )**

రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో 2025 జిఎంపిఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తూ రాజకీయ పదవులను దక్కించుకునేందుకు గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల కోసం రాష్ట్రంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సంఘం అని అన్నారు. గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి అన్ని రంగాలలో ముందుండేందుకు ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వల్లపు అశోక్, జిఎంపిఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు, భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేయి గొంతుకల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02**



గణపురం మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ లక్ష డప్పులు వేయి గొంతుకల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో ఈనెల 7న నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లి బాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏ బి సి డి లు సాధించే వరకులుపెరుగని పోరాటం చేస్తు ఈనెల 7 వ తేదీన తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతు కలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు మాదిగ బిడ్డలు డప్పు కళాకారులు ఏ బి సి డి లు సాధించుకోవడానికి 30 సంవత్సరాల నుండి మాలలకు వ్యతిరేకంగా 58 కులాల అంతిమ పోరాటానికి ఇంటికొక డప్పు భుజాన వేసుకొని సైనికుల్లా కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కట్ల శంకరయ్య ఆలూరి మొగిలి దూడపాక దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ బిజెపి రాష్ట్ర నాయకులు మంద మహేష్ చిలువేరు ఉదయాకర్ కోయిల కార్తీక్ కుక్క ముడి కుమార్ చింతలచెర్ల ఆనందం చింతలచెర్ల పరమేష్ ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం 11కేవీ ఫీడర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి02**

గణపురం మండలం గొల్లపల్లి గ్రామం లో విద్యుత్ లైన్ మరమత్తులు మరియు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున విద్యుత్ అంతరాయం ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది, కావున అట్టి ఫిడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

# క్రీడల్లో రాణించిన జిల్లా పోలీసులకు ఎస్పి అభినందనలు

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు సిపిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ కానిస్టేబుళ్లు శశిధర్, రమీజ్ హుస్సేన్ బాస్కెట్ బాల్ ఈవెంట్లో కా%శీ%స్య పథకం పతకాన్ని గెలుచుకోగా, ఆదివారం రోజున ఎస్పి కిరణ్ ఖరే విజేతలని అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**టేకుమట్ల ఫిబ్రవరి 02 ప్రజాజ్యోతి న్యూస్**



మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి రమ రాజయ్య గార్ల కూతురు అఖిల వెడ్స్ శ్రవణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కత్తి సంపత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీమండలప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం,ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,మండల నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి,వంగ నరేష్,రాచమల్ల సంపత్,వంతాటి తిరుపతి,తోట మొండయ్య,రాచమల్ల రవీందర్,సముద్రాల తిరుపతి,బొడ్డు కుమార్,నల్ల సారయ్య,క్యాతరాజు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నవ తెలంగాణ వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని కరీమాబాద్ లో నవ తెలంగాణ వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, సలహాదారులు తోట బాబన్న, ఉపాధ్యక్షులు గడల రమేష్ ల ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, జిల్లా ముఖ్య సలహాదారులుగా ఊరుగొండ అశోక్, బండారి మహేందర్, బైల గోపి, ఉపాధ్యక్షులు పోరండ్ల సంపత్, ఆడెపు స్వప్న, వేల్పుల ప్రభాకర్, సహాయ కార్యదర్శులు చెన్నూరి మహేష్, రచ్చ శ్రీధర్, బత్తిని సదానందం, మహిళా కార్యదర్శి గద్దె రమ, ప్రచార కార్యదర్శులుగా నీలం రాజు, చిమ్మని ప్రసాద్, సహాయ కోశాధికారి నామిని శివరామ్ ప్రసాద్, మండల అశోక్, కార్యవర్గ సభ్యులు ఎండి సాదిక్, కలకోట్ల వంశీ, ఆడెపు వెంకటేష్, రాగి వేణుగోపాల్, కనుకుంట్ల శ్రీకాంత్, అంకం సంపత్, ఎండి నవాజ్, ఎండి సలార్, జక్కుల మోహన్, సునీల్, జగ్గ ట్వింకిల్, విల్లందుల శివప్రసాద్ మొదలగు వారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాలోని దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించాలని తెలపడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# పేదలకు ఉపాధి చూపే ప్రభుత్వం కాదు

**పెద్దల బ్యాగులు నింపే ప్రభుత్వ బడ్జెట్**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి ):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 50,65,345 కోట్లతో ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ కేటాయింపులలో ఉమ్మడి వరంగల్ కు మొండి చేయి చూపిందని పేదలకు ఉపాధి చూపే ప్రభుత్వం కాదని పెద్దల బ్యాగులు నింపే బడ్జెట్ అని. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే లింగయ్య విమర్శించారు. నిధుల కేటాయింపుల్లో ఉమ్మడి వరంగల్ కు విభజన చట్ట హామీలను నెరవేర్చడంలో అలసత్వం ప్రదర్శిస్తుంది. వరంగల్ మహా నగర అభివృద్ధికి అమృత్, హృదయ్ లాంటి పథకాలకు సరైన నిధులు కేటాయించకుండా నగర జిల్లా అభివృద్ధి కి కేంద్ర బిజెపి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని కాడబోయిన లింగయ్య అన్నారు. ఉత్తర దక్షిణ భారతదేశానికి కూడలిగా ఉన్న కాజీపేట్ అభివృద్ధికి మొండి చేయి చూపెట్టింది. ఈ మధ్య కాలంలో మామునూర్ ఎయిర్ పోర్ట్ ను రెండేండ్లలో పూర్తి చేసి జిల్లా ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తామని గొప్పలు చెప్పిన బిజెపి, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఏమి కేటాయించలేదు. బడ్జెట్ సవరింపుల్లో అయినా జిల్లాకు ప్రత్యేకంగా కేటాయింపులు పెంచునట్లు బీజేపీ మంత్రులు కృషి చేయాలని హితవు పలికారు. ఈ బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అనేకంటే ఎన్నికలు జరిగే రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ గా ఉందని ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. దేశ ప్రజల (కార్పొరేట్లు) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజా వ్యతిరేకంగా బడ్జెట్ ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే లింగయ్య అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారు సిపిఎం పార్టీ నాయకులు అన్నారు...



# అబాకస్ స్టేట్ లెవెల్ లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థికి ఉత్తమ ప్రతిభ బహుమతి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02:** గణపురం ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ వారు అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం హైదరాబాద్ కూకట్ పల్లి లోని పిఎన్ఎం హైస్కూల్ యందు స్టేట్ లెవెల్ అబాకస్ సీనియర్ -2 కాంపిటీషన్లో గణపురం మండలం చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థి మంద సాన్వి (ఐదవ తరగతి) పాల్గొని ఉత్తమ ప్రతిభ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.




# కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు మాతృవియోగం

**పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగింది. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) సం ,, ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,నాయకులు నాంపల్లి రవీందర్, గజ్జెల సదయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, మహిళా నాయకురాలు తీగల సునీత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్, సంజీవ, రషీద్, తదితరులు పాల్గొన్నారు....



# ప్రభుత్వ భూమిని ప్లాట్ చేసి సొమ్ము చేసుకొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**టిఎంఆర్పిఎస్**

**ములుగు జిల్లా అధ్యక్షులు గాజర్ల రాజు**

**మంగపేట, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి ):**

మంగపేట మండలం కమలాపురం గ్రామంలో హైవే రోడ్డు ప్రక్కన ఉన్న 106 116 లోని సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూములను ఇండ్ల ప్లాట్స్ చేసి అమ్ముతున్నారు. కమలాపురం గ్రామం లో అంబెద్కర్ కమ్యూనిటీ హాల్ కోసం 2020 సంవత్సరం లో సర్వే నంబర్ 116 గల ప్రభుత్వ భూమిని కాపాడుకుంటూ ప్రభుత్వ అధికారులకు అంబెద్కర్ కమ్యూనిటీ హాల్ కోసం వినతి పత్రాలు ఇచ్చుకుంటూ వచ్చినామని టిఎంఆర్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గాజర్ల రాజు మాదిగ అన్నారు.అ భూమిని కూడా అమ్ముకుంటున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడుతూ అంబెద్కర్ కమ్యూనిటీ హాల్ కు స్థలని మాజూరు చేయాలనీ టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు గాజర్ల రాజు మాదిగ అన్నారు.




# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

**కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి )**

ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని,ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఉత్తమ నాయకత్వాన్ని అందిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్, గంజి ప్రసాద్ రెడ్డి, వెంకన్న యాదవ్,భాస్కర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్,రామ్మోహన్ రెడ్డి,ముద్దసాని సురేష్, వినోద్ కుమార్,గిరిధర్, కుమార్ యాదవ్,వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి, అనిత, సహదేవ్,బుచ్చి రాములు, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, వెంకన్న, మహంకాళి సురేందర్,వెంకన్న,యాకయ్య,వెంకట సాయిలు, సతీష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా కొనసాగుతున్న ఇసుక మాఫియా


**నేలకు వొరుగుతున్న తాటి చెట్లు**

**తాటి వనాన్ని కాపాడాలని ప్రభుత్వానికి గౌడ్ అన్నల విజ్ఞప్తి**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి ):**

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నందనం ,రాంనగర్ ,జగ్గయ్య గూడెం, లింగమోరిగూడెం గ్రామాలలో ఇసుకరాయులు ఇసుక తోడడంతో తాడిచెట్లు నేలకు వోరుగతున్నాయి. యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక జీవన ఆధారం కోసం తన వృత్తిని నమ్ముకుని బ్రతుకుతున్న గీత కార్మికులు. హిటాచి జెసిబి లు వందల ట్రాక్టర్లతో రోజు ఇసుక తోడుతున్నందున తాటి చెట్ల వనం మొత్తం నేలకు వొరిగి, గౌడ్ అన్నలకు భారీ నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికార యంత్రాంగం అప్రమత్తమై ఇసుక మాఫియా తవ్వకాలపై ఉక్కు పాదం మోపి, తాటి చెట్లను కాపాడాలని గీత కార్మికులు మైనింగ్, ఏక్సైజ్ శాఖ అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు...







# బిజెపి కరీమాబాద్ మండలాధ్యక్షునిగా బోరిగం నాగరాజు

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి02 (ప్రజాజ్యోతి)**



భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా వరంగల్ జిల్లా కరీమాబాద్ మండల శాఖ అధ్యక్షునిగా 39వ డివిజన్ కు చెందిన బోరిగం నాగరాజు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి ఎడల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో కరీమాబాద్ మండల అధ్యక్షునిగా బోరిగం నాగరాజు ను ఎన్నుకున్నారు. అలాగే కౌన్సిల్ మెంబర్ గా ఆకుతోట రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ బిజెపి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ పూజ

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

నర్సంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ ప్రాంగణంలో కూర్మ యంత్ర శంకు పూజలు జపములు ప్రారంభం అయ్యాయి, అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు దుబ్బా రమేష్,కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్,సభ్యులు చింతల నిరంజన్ రామగోని సుధాకర్ వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంద్, మెరుగు లక్ష్మణ్ బాబు పాలాయి రవి, ప్రముఖులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమమును అర్చకులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులుమాధవాచార్యులు రామానుజాచార్యులు ఆదిత్యాచార్యు,లు శేషా చార్యులు వెంకట నరసింహాచార్యులు శ్రీకర్, రంగనాథ స్వామి పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా వైభవోపేతంగా జరిపించారు. తేదీ 07.2.2025 శుక్రవారం రోజున ఉదయం 11:26 నిమిషాలకు ముగ్గు పోయుట కూర్మ యంత్ర ప్రతిష్ట శంకు ప్రతిష్టలకు ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు ముహూర్తం నిర్ణయించారు.ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం పగడం బంగారం మరియు భక్తితో ఆధ్యాత్మిక భజనలు పారాయణాలు చేసి సమర్పించి భగవత్ కృపకు పాత్రులు కావాలని అధ్యక్షులు కోరుచున్నాము.



## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** నగరంలోని తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటలో గౌడ పరపతి సంఘం10వ వార్షికోత్సవ సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా విలాసాగరం శ్రీనివాస్ గౌడ్(పెద్ద), అధ్యక్షులుగా విలాసాగరం విశ్వనాథం గౌడ్, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, బత్తిని వీర భద్రయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విలాసాగరం శ్రీధర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా విలాసాగరం రమేష్ బాబు గౌడ్, కోశాధికారిగా విలాసాగరం శ్రీనివాస్ గౌడ్, సహాయ కోశాధికారిగా విలాసాగరం రమేష్ బాబు గౌడ్, శాశ్వత అధ్యక్షులుగా విలాసాగరం



సతీష్ చంద్ర, కత్తి ఎల్లగౌడ్ గౌడ్ మరియు ముఖ్య సలహాదారులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని గౌడ కులస్తులందరూ అభినందించారు.

# బడ్జెట్ లో విద్యా రంగానికి మొండి చెయ్యి

**– అంకెల గారడి తో మాయ చేసి చూపించారు**

**– బిఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి**

**వెంకటాపురం,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బిఎస్పీ వెంకటాపురం మండల అధ్యక్షులు గణేష్ చారి పాల్గొని మాట్లాడుతూ..కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని విమర్శించారు.విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీని ఎక్కడా ప్రస్తావించలేదని,రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావన లేదు.ట్రైబల్ యూనివర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు,ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద యెత్తున నిధులు కేటాయించి ఎన్నికలు లేని రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడం సరైంది కాదన్నారు.సంక్షేమానికి కేవలం 1.2 శాతం మాత్రమే నిధులు కేటాయించడం వల్ల సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు.బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమ నిపించారని ధ్వజమెత్తారు.పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు కార్పొరేట్లు కట్టబెట్టి 11 సంవత్సరాల పాలనలో పేదల విద్యవైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి వేతన సంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ



మిలిగిందన్నారు.బీజేపి పాలనలో ప్రమాదంతో పాటు దేశం దివాల తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నిధులు తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్, బిజెపితో లోపకారి ఒప్పందం కుదుర్చుకుందని ఆయన మండిపడ్డారు.

## దాతృత్వం చాటిన చిన్ననాటి మిత్రుడు గుండా రవి ముదిరాజ్

**– లక్ష డప్పులు వేల గొంతులు సభకు టీ షర్ట్ క్యాప్ లు,కండువాలు అందజేత**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** అనగారిన వర్గాల ఆశా జ్యోతి మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాలు, ఆరోగ్యశ్రీ అలాగే వికలాంగులు,వృద్ధులు వితంతువుల పెన్షన్ తన జాతి కోసం కాకుండా అందరికీ వర్తించేలా చేసిన ఎన్నో పోరాటాలను చూసి ఆకర్షితుడైన తన చిన్ననాటి మిత్రుడు లక్ష డప్పులు వేల గొంతులు సభకు గుండా రవి టీ షర్ట్స్,క్యాప్ లు, కండువాలు అందజేసినట్లు ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన చిన్న నాటి మిత్రుడు గోవిందరావు పేట మండలంలో నివసించే గుండా రవి ముదిరాజ్ (ఆర్టీసి డ్రైవర్)వెంకటాపూర్ స్కూల్ లో చదువుకున్నప్పుడు నాతోటి మిత్రుడని తెలిపారు.నేను చేసే పోరాటాలను చూసి నేను నీకోసం ఏదైనా చేయాలని ఉంది శ్యామ్ అని చెప్పి ఒక 100 ఎమ్మార్పీఎస్ కు సంబంధించిన టీ షర్ట్స్,100 క్యాప్ లు,100 కండువాలు హైదరాబాదులో తీసుకొని మా కోసం వెంకటాపూర్ కు పంపించినట్లు తెలిపారు. తన



వంతు సాయంగా టీషర్ట్స్ క్యాప్ లు,కండువాలు పంపించిన గుండా రవి ముదిరాజ్ కు ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా కమిటీ తరపున అలాగే వెంకటాపూర్ మండల కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబవుతున్న వేణుగోపాల స్వామి దేవాలయం

**ఈనెల 14 నుండి 18 వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు**

**ఆలయ ప్రారంభోత్సవం అనంతరం గ్రామ దేవతల ప్రతిష్టాపన**

**గ్రామస్థుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న భారీ ఏర్పాట్లు**

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 02** గణపురం మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన చెల్పూర్ గ్రామ పరిధిలోని పాపయ్యపల్లిలోని రామాలయం, వేణుగోపాల స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబవుతుంది. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన మహోత్సవ తేదీలను ఖరారు చేశారు. గతంలో ఉన్న పూర్వపు దేవాలయ స్థలంలోనే నూతనంగా ఆలయాన్ని నిర్మించి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈనెల 14 నుండి 18 వరకు ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా క్రతువులు నిర్వహించనున్నారు. స్వామి వారి ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమం కూడా జరగనుంది. రామాలయం వేణుగోపాల స్వామి దేవాలయం తో పాటు గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామస్థులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా చెల్పూర్ ముస్తాబవుతుంది. పండగ వాతావరణం లో కార్య క్రమాలు నిర్వహించేందుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పొన్నం ఉపేందర్ నియామకం





**డోర్నకల్ ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)....**

ఖమ్మం కాలవొడ్డు ఆటో యూనియన్ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించి సభ్యుల ఆమోదం మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డోర్నకల్ మండల పరిధిలోని చిలుకోడు,సంకీస,బొడ్రాయి తండా, ఆటో యజమాన్యంతో ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు.అప్పి ఆటో యూనియన్ అధ్యక్షులుగా పొన్నం ఉపేందర్ మెజారిటీ ఓటింగ్ తో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ మాట్లాడుతూ, ఆటో కార్మికుల సమస్యల సాధనకు పనిచేస్తామని, అందరం ఐక్యంగా ఉండి అభివృద్ధి సాధిస్తామన్నారు. నా ఓటింగ్ కు సహకరించిన ప్రతి ఒక్క ఆటో యజమాన్యానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రంలో కళా ప్రదర్శన చేసిన ఊర శివ

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :**

కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో ఆదివారం సీనియర్ కళాకారుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల కళా ప్రదర్శన కార్యక్రమంలో మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన సకల కళ సాంస్కృతిక విభావరి మంద హెచ్చుల కథలు చెప్పే ఊర శివ (19) పాల్గొన్నారు. వారి తండ్రి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఊర సంపత్ తో కలిసి పాల్గొన్నారు. ఊర శివ తమ వంశ పారంపర్యంగా తమ తాతల నుండి వస్తున్న మంద హెచ్చుల కథను తాత అయిల మల్లు, తండ్రి సంపత్ ల వారసత్వంగా పాఠశాల దశ నుండే ప్రదర్శిస్తూ గత 2023 వ సంవత్సరంలో కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నారు. మాదాపూర్ లోని సాంస్కృతిక వనరుల శిక్షణ కేంద్రంలో సైతం రాష్ట్రస్థాయి కళా ఉత్సవంలో ప్రథమ బహుమతి పొందాడు. 2024 లో జాతీయస్థాయిలో ఢిల్లీలోని బాల్ భవన్ లో జరిగిన కళా ఉత్సవంలో సైతం పాల్గొని బహుమతి సాధించాడు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఊర శివ చిన్నప్పటినుండే కళా ప్రదర్శనలో తన ప్రతిభను ప్రదర్శిస్తూ అటు చదువు ఇటు కళా ప్రదర్శనలో రాణిస్తున్నాడు.



# లక్ష డబ్బులు వెయ్యి గొంతుల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**– ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్**
**– మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి**
**– మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ**

**వెంకటాపురం,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు,లక్ష డప్పులు వాల్ పోస్టర్లను ఆదివారం ఎస్సీమద్రిగూడెం గ్రామంలో ఎమ్మెస్పి జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివమాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వావిలాల సాంబశివరావు మాట్లాడుతూ..గత సంవత్సరం ఆగస్టు1న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం షెడ్యూల్ కులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తూ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు మాదిగ,మాదిగ ఉపకులాల ఏ.బి.సి.డి వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తామని, విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో వారికి అండగా ఉంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి వర్గీకరణ సమస్యను



కాలయాపన చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడినదాని ప్రకారం ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ,సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,కోగిల మల్లికార్జున్ మాదిగ,ప్రవీణ్, తిరుపతి,రాంబాబు,ఎల్లయ్య, గ్రామ అధ్యక్షులు చెన్నం వంశీ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు

**బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తి ఫిబ్రవరి 2, ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మొర్రి రాజేందర్ కు చెందిన నూతన మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడివెల్లి శ్రీనివాస్, కత్తి సోమన్న, కత్తి



యాకయ్య,చెన్నబోయిన యాకయ్య, గిరిక సురేష్, రాంపెల్లి రాజాలు,తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) :** మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈనెల 7వ తేదీన జరగబోతున్న లక్ష డబ్బులు వేల గొంతుకల మహా ప్రదర్శనకు వందలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు. వర్గీకరణ అయ్యేవరకు నిరంతరం పోరాడుతూనే ఉంటామని ఆయన అన్నారు. ప్రభుత్వంచొరవ తీసుకోవాలని లేని పక్షంలో లక్షలాది డబ్బులు చావు డప్పు లై మొగుతాయని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు జిల్లాల నాగరాజు,మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లేత్కరి రాజయ్య, లేత్కరి రాజబాబు, బెల్లంపల్లి రాజయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ మాజీ అధ్యక్షులు చకినారపు గణపతి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్ ఆవిష్కరణ

**ఈనెల 7న వందలాదిగా కదలిరండి**
**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**
**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో లక్ష డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శన ఈనెల 7వ తేదీన జరగబోతున్న మహా ప్రదర్శన పోస్టర్ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ ధ్యేయంగా జరుగుతున్న మహా ప్రదర్శనలు విజయవంతం చేసుకుని వర్గీకరణ అయ్యేవరకు నిరంతరం పోరాడుతూనే ఉంటామని బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 7వ తేదీ లోపే వర్గీకరణ అమలు చేయాలని ఆ ప్రదర్శనలు ఆనంద ఉత్సవంతో మహా ప్రదర్శన విజయవంతం చేసుకునే విధంగా ప్రభుత్వంచొరవ తీసుకోవాలని లేని పక్షంలో లక్షలాది డబ్బులు చావు డప్పు లై మొగుతాయని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు జిల్లాల నాగరాజు,మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య మరియు తూటిచెర్ల దుర్గయ్య, మండల ఉపాధ్యక్షులు కోయ్యాల భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల సదానందం, కొలుగురి శ్రీకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,ఫిబ్రవరి 2. ప్రజాజ్యోతి**

ఈరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.ములుగుపల్లి ఫీడర్ పరిధిలోని స్తంభంపల్లి పిపి వజినపల్లి పోలారం ఉట్లపల్లి దుంపిల్లపల్లి బోగ్గులపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## కమలాపురం లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**మంగపేట, ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి ):**



మంగపేట మండలం కమలాపురం గ్రామం గుడ్డేలుగులపల్లి వీధిలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క జిల్లా అధ్యక్షులు అశోక్ఆ దేశాలతోనూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు మంజూరు చేశారు. ఆదివారం స్థానిక అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రారంబించారు. కమలాపూర్ లో సీతక్క ఆటో స్టాండ్ నుండి రైస్ మిల్ టు గుడ్డే లుగులపల్లి చివరి వరకు రెండు కోట్ల 50 లక్షలతో రోడ్డు నిర్మాణం ప్రారంబించారు. గుడ్డెలుగులపల్లి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది. గత సంవత్సరం నుండి గుడ్డేలుగులపల్లి ప్రజలు లో వోల్టేజ్ కరెంటుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అక్క సంబంధిత అధికారులతో మాట్లాడి 65కెవి ట్రాన్స్ఫార్మర్ 4 లక్షలు మంజూరు చేసి ప్రారంభించినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. గెలిచిన సంవత్సరం కాలం లోనే ఇన్ని అభివృద్ధి పనులు చేసిన అక్క కి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మరెన్నో అభివృద్ధి పనులు కమలాపురం కు అక్క సహకారంతో చేసుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు. ప్రచార కార్యదర్శి కోల శివ గ్రామ కార్యదర్శి భూమా సంజీవ మరియు కాంగ్రెస్ నాయకులు బోగ్గుల భూషణం బొగ్గుల రవి రాజేష్ ఆదినారాయణ నాయని రాజు పెద్ది శ్రీను కుల్లా యాకయ్య మరియు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన పంచాయతీ కార్యదర్శి .. ఏం చేశారో తెలుసా..?

**మంగపేట,ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి ):**

ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు చెప్పించాలని ఆశపడతారు. ప్రతిష్టాత్మకమైన పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు లక్షలు వెచ్చిస్తుంటారు. ఇలాంటి తరుణంలో మంగపేట మండలంలో ని నిమ్మగూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూన్న సంపత్ కుమార్తె చైత్రను తన నివాసానికి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.ప్రభుత్వ పాఠశాల లో తన కూతురును చేర్పించి ప్రభుత్వ విద్యావ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ దంపతులు అనుకున్నదే తడువుగా తమ కూతురుని ప్రభుత్వ పాఠశాలకు పంపించి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ విద్య అందరికి అందాలని.. పేద ధనిక తేడా లేకుండా విద్య సాగాలని, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను కూడా ప్రభుత్వ బడిలోనే చదివించి ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకాన్ని పెంచాలనే సంకల్పంతో.. తమ కూతురు చైత్ర ను ప్రభుత్వ పాఠశాలకు పంపి ఆదర్శంగా నిల్చారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 02 ప్రజాజ్యోతి...**

మండలంలోని కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007- 2008 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తమ తోటి చదువుకున్న విద్యార్థులు మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరేలా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తమకు విద్య బోధనలు నేర్పించిన గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వారు చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలంటే క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అభ్యసించినాడే సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించే విధంగా ఉంటారని బోధించిన ఆ జ్ఞాపకాలను ఒక్కో విద్యార్థి గుర్తు



చేసుకున్నారు. ఆనాడు చెప్పిన మాటలే తూచా తప్పకుండా పాటించి ఈరోజు తమ కాళ్లపై తాము నిలబడుతున్నామని విద్యార్థులు ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత, గ్రామ నాయకులు పూదరి రవీందర్ గౌడ్, దూడల సంపత్ గౌడ్, ముంజాల నారాయణ, రిటైర్మెంట్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వేణుగోపాల్ ,శ్రీనివాస్, సదాశివరెడ్డి, ఎల్లయ్య, మల్లికార్జున ,ఝాన్సీ, ఉమాదేవి, రాజేశ్వరి, గ్రామ నాయకులు, పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ పెద్దమ్మ తల్లి గుడికి గ్రానైట్ విరాళం అందజేసిన కుమారస్వామి గౌడ్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి...**




ములుకనూరు పెద్దమ్మ తల్లి గుడికి గ్రానైట్ ని విరాళంగా అందించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల.కుమార స్వామి గౌడ్ .సమాజ సేవలోభాగం గా తమవంతు గా ఎంతోమంది కి చేయూతనందించి, మన మండలంలోని గుళ్ళకు కూడా ఎంతో సహాయం అందించారు. మంచి సేవా గుణం, ఒకరికి సహాయం చెయ్యాలనే ఒక మంచి సంకల్పం కలిగిన కుమారస్వామి గౌడ్ పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి సహాయం అందించారు., అదేవిధంగా ముల్కనూర్ గ్రామానికి



చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్ పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి 20వేల 116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంలో మాకు సహాయాన్ని అందించినందు ముదిరాజుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరను తలపించిన రంగశాయిపేట





**- ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**
**- ఊరంతా బోనాలు చేసి బొడ్రాయి గ్రామదేవతకు మొక్కులు చెల్లింపు**
**- పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):**



నగరంలోని 42వ డివిజన్ పరిధిలోని రంగశాయిపేటలో ఆదివారం బొడ్రాయి బోనాలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ కూడలి బొడ్రాయి వద్ద మరియు రామాలయం బొడ్రాయి లకు మొదటి వార్షికోత్సవంలో భాగంగా సాంప్రదాయం ప్రకారం శాలివాహనులు తమ తొలి బోనాన్ని గ్రామ దేవతలకు సమర్పించారు. డోలు వాయిద్యాల నడుమ భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకొని బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించి తమ ప్రాంతాన్ని చల్లంగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తులు పూణకాలతో ప్రాంగణమంతా మార్మోగింది. భక్తులు తన్మయంతో పులకించిపోయారు. ఊరంతా ఒకేసారి బోనాల పండుగను చేసుకోవడంతో ప్రాంతమంతా జన జాతరను తలపించింది. మహిళలు ఉదయం నుండి రాత్రి వరకు బోనాలను సమర్పించారు. బొడ్రాయి ప్రతిష్టాపనకు సహకరించిన దాతలను ఈ సందర్భంగా ఆర్ వై ఎఫ్ సభ్యులు శాలువా, మెమోంటో తో సత్కరించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకున్నారు. రంగశాయిపేట ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జగిత్యాల సీనియర్ సిటిజన్ కంచె ప్రసాద్, ఎస్సై చెట్ల శ్రవణ్ కుమార్, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోషాల పద్మ స్వామి, ఉత్సవ కమిటీ కన్వీనర్లు కేడల జనార్ధన్, కొల్లూరి యోగానంద్, గుండు పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, చందా మనోహర్, శేర్ల అనిల్ కుమార్, గాదె వేణుగోపాల్, శంకేశి రాజేష్, మునుకుంట్ల శ్యామ్,బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, శ్రీరామోజు మోహన చారి, దూడ పరమేష్, కుసుమ కేదారి, మండల నరసింహారాములు, గ్రామ పెద్దలు, ఆర్ వై ఎఫ్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా సిఐటియు

**- వీరారం గ్రామ కమిటీ సమావేశంలో..**

**- బీసీ డబ్ల్యూ ఎఫ్-సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**మరిపెడ,ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి):** కార్మిక హక్కుల కోసం నిలబడుతూ పోరాటాలు చేస్తున్న సంఘం బీసీ డబ్ల్యూ ఎఫ్-సిఐటియు అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.ఆదివారం మండలంలోని వీరారం గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం కొమ్ము శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం పనిచేస్తున్నామని గుర్తింపులేని కొన్ని సంఘాలు కార్మికులను మోసం చేసే విధంగా ప్రకటనలు చేయటం సరైనది కాదన్నారు.320 రిజిస్ట్రేషన్ నెంబర్ గల సిఐటియు సంఘం అఖిలభారత స్థాయిలో కార్మిక హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఒకరు ఇద్దరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం భవన నిర్మాణ కార్మికులను వాడుకుంటూ సిఐటియు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు గ్రహించి కార్మికుల కోసం నిరంతరం పనిచేసే వారిని గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇన్సూరెన్స్ ఇప్పిచ్చిన ఘనత ట్రేడ్ యూనియన్ సీఐటీయూ కే ఉందన్నారు.పనిచేసే కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు పోరాడుతుందన్నారు.అంతేగాక కార్మిక శాఖ నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తుండగా దానికి వ్యతిరేకంగా ఆందోళనలో పోరాటాలు చేయడంలో సిఐటియు ముందుంది అన్నారు.చాలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక శాఖకు మొండిచే చూపిందని దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.

**వీరారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక..** బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు) అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంట భద్రయ్య, కార్యదర్శిగా కొప్పుల లచ్చయ్య, కోశాధికారిగా కొమ్ము శ్రీరాములను ఎన్నుకున్నారు మరో 20మందితో కమిటీల్లో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుంకరి వెంకన్న,ఎన్ పున్నయ్య,బల్లెం వెంకన్న,జి.రవి,జి వీరన్న,ఎన్ రమేష్, వెంకన్న,జి.సోమన్న,కుమార్ తదితరులు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

**రాయపర్తి, ఫిబ్రవరి 2, ప్రజా జ్యోతి:** ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు ఆదివారం ప్రారంభం ఏమైపోతున్నారు. రాయపర్తి మండలం మైలారం గ్రామం మెయిన్ రోడ్డు ఎస్సార్ పెట్రోల్ పంప్ ఎదురుగ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకార సారధ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు వారిలో సమైక్యత భావాన్ని పెంపొదించడానికి ఈ టోర్నమెంట్ కార్యక్రమంను ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, మరియు గ్రామ యూత్ నాయకులు, నిర్వహణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

